క్లుప్తంగా

డ్రైవింగ్ లైసెన్స్ ధ్రువపత్రాల పంపిణీ



ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు పొందాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్సు ధృవప్రతాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 600మంది వరకు దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు. మొదటిరోజు 100మందికి లెర్నింగ్ లైసెన్సు ధృవపత్రాలను పంపిణీ చేశామన్నారు. రోడ్డు నియమ నిబంధనల గురించి తెలుపుతూ ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్సు కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

ఆర్డీఓ కొమురయ్యకు సన్మానం



ఆర్డీఓను సన్మానిస్తున్న అధికారులు

నారాయణఖేడ్: నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కొమురయ్యను ఖేడ్ ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఆర్డీఓ, తహశీల్ కార్యాలయ అధికారులు ఘనంగా సన్మానించారు. ఆర్డీఓ కార్యాలయ డీఏవో సతీష్, ఎన్నికల విభాగం తహశీల్దార్ సందీప్, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, వరలక్ష్మి, రాజు, ఆర్ఐ మాధవరెడ్డి పాల్గొన్నారు.

శిథిలావస్థ ఇళ్లల్లో ఉండొద్దు

జిన్నారం(పటాన్‌చెరు): వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో శిథిలావస్థ ఇళ్లల్లో ఉండొద్దని బొల్లారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలోని పురాతన ఇళ్లను కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలేందుకు సిద్ధంగా ఉన్న 40గృహాలను గుర్తించామన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



చెత్తను తొలగిస్తున్న నాయకులు

జహీరాబాద్: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఢిల్లీ వసంత్ అన్నారు. స్వచ్ఛ జహీరాబాద్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జహీరాబాద్ పట్టణంలో ఆయా కాలనీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో నిర్వహించిన కార్యక్రమ స్ఫూర్తితో స్వచ్ఛ జహీరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దత్తాత్రి ముదిరాజ్, రమేష్, శివాజీ, విష్ణువర్ధన్, గోపాల్, సంతోష్, శివ, మనోజ్, సుశాంత్, స్టీవెన్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన



మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ రాములు

పటాన్‌చెరు టౌన్: అర్హులైన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ బొమ్మ రాములు అన్నారు. మంగళవారం గీతం విశ్వవిద్యాలయంలో ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటరు నమోదు శాతం ఆశించిన స్థాయిలో లేదన్నారు. జనవరి 1, 2023కు గాను 18 ఏళ్లు నిండిన వారంతా ఫారం-6ను నింపి నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 1950 టోల్ నంబర్‌కు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించవచ్చన్నారు. ఎన్నికల అధికారుల వివరాల కోసం www.nvrp.in యాప్‌ను సందర్శించాలని సూచించారు.

ఎమ్మెన్నార్ కళాశాలలో..

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి ఎంపీడీవో ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెన్నార్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువత ఓటుహక్కును పొంది సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఖేడ్' మున్సిపాలిటీకి రూ.10 కోట్లు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.10కోట్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వైస్‌చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజూరైన నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీలలో పలు అభివృద్ధి పనులను చేపడతామని వివరించారు.

చెక్కుల పంపిణీ

నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి మంగళవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఐకేపీ కార్యాలయ ఆవరణలో కస్టమర్ హైరింగ్ సెంటర్‌లో ఖేడ్ మండల మహిళా సమాఖ్యకు ట్రాక్టరు, జేసీబీలను అందించి, మహిళాసమాఖ్య ఉత్పత్తుల విక్రయాల కోసం చేపట్టిన రూరల్‌మార్ట్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. మహతి జ్యోతిష్యాలయంలో చండీ యాగ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు.

నల్లవాగు కాల్వల్లో పూడికతీత

కల్హేర్(నారాయణఖేడ్): జిల్లాలోని నల్లవాగు కాల్వల్లో మంగళవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సొంత డబ్బులతో పూడికతీత పనులు చేపట్టారు. సిర్గాపూర్ మండలంలోని గోసాయిపల్లి, పోచాపూర్, కల్హేర్ మండలంలోని బీబీపేట, ఖానాపూర్(కే), కృష్ణాపూర్ వద్ద ప్రాజెక్టు కాల్వల్లోని పిచ్చిమొక్కలను తొలగించారు. పూడికతీత పనులపై ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మణిపూర్ ఘటన అమానవీయం



పటాన్‌చెరు: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



జహీరాబాద్ టౌన్‌లో..

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండురంగారెడ్డి
- నిందితులను కఠినంగా శిక్షించాలని ర్యాలీ

పటాన్‌చెరు: మణిపూర్‌లో మహిళలపై జరిగిన అత్యాచార ఘటన అమానవీయమని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండురంగారెడ్డి అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు నాయకులు సుధాకర్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

కొండాపూర్(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రం పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు, ఆసిఫ్ అలీ, వెంకయ్య, సంజీవులు, భాస్కర్, ఉస్మాన్, బుచ్చయ్య, కిషన్, శీను, సురేష్, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

మణిపూర్ ఘటనను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, నర్సింహులు, యాదవరెడ్డి, రెహమాన్, మహబూబ్, అశోక్, కష్ణ, హర్షద్, శ్రీనివాస్, ప్రవీణ్, దాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

నారాయణఖేడ్: మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో నెలకొన్న ఘటనలను నిరసిస్తూ నారాయణఖేడ్ రాజీవ్‌చౌక్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ బాధ్యులు చిరంజీవి, కొటారి నర్సింహులు, అరుణ్, శంకర్, విజయ్, రవి, బస్వరాజ్, నితిన్ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

జహీరాబాద్ టౌన్: మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు చేసి హత్యలు చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మణిపూర్ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, సలీమొద్దీన్, తుల్జరాం, చంద్రన్న, ఎసయ్య పాల్గొన్నారు.

మహిళల రక్షణలో కేంద్రం విఫలం

వట్‌పల్లి(అందోల్): మహిళల రక్షణలో కేంద్రం విఫలమైందని సీపీఎం డివిజన్ కన్వీనర్ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. జోగిపేట హనుమాన్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వెంకటేశం శ్రీనివాస్, బలరాం, వసంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చాందీబాయి చౌహాన్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నారాయణఖేడ్: వర్షాకాలంలో వ్యవసాయ, వైద్య, ఆరోగ్యశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కర్ర చాందీబాయి చౌహాన్ సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ సాగుకోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మిబాయి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వసంత్‌విహార్‌లోకి వరద నీరు



జహీరాబాద్: వసంత్‌విహార్ కాలనీలో చేరిన వరద నీరు

జహీరాబాద్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని వసంత్‌విహార్ కాలనీలోకి భారీగా వరదనీరు చేరింది. దీంతో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డీఈఈ దీప్‌చంద్ ఆధ్వర్యంలో వరదనీరు వెళ్లేందుకు వీలుగా జేసీబీ సహాయంతో బ్రిడ్జిల వద్ద పేరుకున్న మట్టిని, వాగులోని పిచ్చిమొక్కలను, వెంచర్లలోని కట్టడాలను తొలగించారు.



ఇళ్లలోకి మురుగు నీరు

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని బొక్కలగూడెం గ్రామంలో వరదనీటితో పాటు మురుగునీరు ఇళ్లలోకి చేరడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎక్కడికక్కడ జామ్ కావడంతో మురుగునీరు బయటకు వచ్చి ఇళ్లలోకి చేరాయి. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ చెరువుకట్ట పరిశీలన



జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లి పారిశ్రామిక వాడలోని చెరువు వర్షాల కారణంగా అలుగు పారుతోంది. దీంతో చెరువుకట్ట పటిష్టతపై ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు మంగళవారం చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం చెరువు కట్టకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



◆ సహాయక చర్యల్లో కౌన్సిలర్

జిన్నారం(పటాన్‌చెరు): భారీ వర్షాల కారణంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని మల్లన్న బస్తీలో వరద నీరు చేరి ఇళ్లల్లోకి వెళ్తోంది. దీంతో మంగళవారం కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇళ్లలోకి నీరు వెళ్లకుండా సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీ వాహనంతో నీళ్లు నిల్వ ఉన్న చోట కందకాన్ని తీయించి నీటిని బయటకు పంపించడంతో కాలనీవాసులు చంద్రారెడ్డి సేవలను కొనియాడారు.

◆ 27న జిల్లా స్థాయి యోగా సెలక్షన్

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లాస్థాయి యోగా సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్‌కుమార్, రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొనే బాలబాలికలు 9 నుంచి 14 సంవత్సరాలు సబ్ జూనియర్ విభాగంలో 14 నుంచి 18 సంవత్సరాలు ఉండాలన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఉదయం 10 గంటలకు అంబేడ్కర్ స్టేడియానికి రావాలన్నారు. పూర్తి వివరాలకు 9441382238 ,9676946771లను సంప్రదించాలని సూచించారు.

◆ బీజేపీలో చేరికలు



జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలకు చెందిన మహిళలు బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ఆనంద్‌కృష్ణారెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సాయికిరణ్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, నాయకులు సరిత, మేఘన పాల్గొన్నారు.

◆ పాలాభిషేకం

నారాయణఖేడ్: పదోన్నతులతో పాటు పేస్కేల్ ఇస్తూ జీవో జారీచేయడాన్ని హర్షిస్తూ నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట మంగళవారం డివిజన్ పరిధిలోని వీఆర్ఏలు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేయడం ఆనందంగా ఉందన్నారు. వీఆర్ఏల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఖాజామైనొద్దీన్, ఇతర బాధ్యులు బాల్‌రాజ్, లక్ష్మణ్, సాయిలు, శశికళ, సాయిలు, వైజ్యనాథ్, రాజ్‌కుమార్, గోపాల్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన

జహీరాబాద్: మున్సిపల్ కార్యాలయంలో ఆయా మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది, పోలింగ్ సిబ్బందికి ఆర్డీఓ వెంకారెడ్డి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా సమావేశాలు నిర్వహించి ఓటర్ల చేరికలు, తొలగింపులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్‌లు స్వామి, మునీర్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బీఎల్‌ఓలతో సమావేశం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్ఓ, బీఎల్ఓ సూపర్‌వైజర్‌లకు తహసీల్దార్ జయరాం ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ సురేష్, ఉప తహశీల్దార్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకారెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): ఓటర్ జాబితా సవరణ తదితర అంశాలపై కల్హేర్‌లో మంగళవారం బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఓటరు జాబితాలో దివ్యాంగుల పేర్లు, మార్పులు, సవరణకు సమాచారం సేకరించాలని సూచించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

జహీరాబాద్ టౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు జహీరాబాద్, మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయాల వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ప్రమోషన్స్ చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి జహీరాబాద్, మొగుడంపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీపాల్, చంద్రశేఖర్, రమేష్, మల్లేష్, నాగేష్, విజయ్, విజయ లక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నారాయణఖేడ్: అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సామ్యూయేల్, సంగ్రాం, మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం ఖేడ్ తహశీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినతిపత్రంలో పలు సమస్యలు ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

'నిధి ఆప్‌కే నిఖత్'ను సద్వినియోగం చేసుకోవాలి

పటాన్‌చెరు టౌన్: భవిష్యనిధి సంస్థ ద్వారా ప్రతినెల సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల్లో భాగంగా నిధి ఆప్‌కే నిఖత్ 2.0 ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ప్రాంతీయ కమిషనర్ విశాల్ అగర్‌వాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి అశోక్‌నగర్ హోండా షోరూం, సంగారెడ్డి జిల్లాకు సంబంధించి జహీరాబాద్ అల్లిపూర్ మెథోడిస్ట్ రూరల్ హైస్కూల్, మెదక్ జిల్లాకు సంబంధించి నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శిబిరాలను ఉదయం 9:30 గంటల నుంచి 5:45 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. భవిష్య నిధి సమస్యలు ఉన్నవారు పైన పేర్కొన్న శిబిరాల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

డాక్యుమెంట్ పోయినది

M.D. ఇస్మాయిల్ తండ్రి M.D. ఖైరత్ అలీ వయసు 59 సంవత్సరాలు R/o. H.No. 2-82/1, దిగ్వల్ గ్రామం, కోహీర్ మండలం, సంగారెడ్డి జిల్లాకు చెందిన నేను తెలియచేయునదేమనగా, నా ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 1728 ఆఫ్ 1984 కలిగిన నా ఆస్తి డాక్యుమెంట్ పోయినది. దాని గురించి వెతుకగా దొరకలేదు. దొరికిన వారు ఈ ఫోన్ నంబరుకు తెలుపగలరు.
ఫోన్ నం.:9966722588

డాక్యుమెంట్ పోయినది

మహ్మద్ ఫహీద్ ఆరీఫ్ తండ్రి మహ్మద్ మసూద్ వయసు 35 సంవత్సరాలు R/o. SBH కాలనీ, అల్లీపూర్ (గ్రా), జహీరాబాద్ మండలం, సంగారెడ్డి జిల్లాకు చెందిన నేను తెలియచేయునదేమనగా, రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 1718 ఆఫ్ 1984కు సంబంధించి నా తల్లి రహీమున్నిసా బేగం భర్త మహ్మద్ మసూద్ యజమానురాలు. సదరు ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ పోయినది. దాని గురించి వెతుకగా దొరకలేదు. దొరికిన వారు ఈ ఫోన్ నంబరుకు తెలుపగలరు.
ఫోన్ నం.:9951059598

పేదరికం చదువుకు ఆటంకం కారాదు



బాలికలకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న ఎంఈఓ

ఎంఈఓ దండు అంజయ్య

సదాశివపేట(సంగారెడ్డి): చదువుకు పేదరికం ఆటంకం కాకూడదని ఎంఈఓ దండు అంజయ్య అన్నారు. బడి మానేసిన ముగ్గురు బాలికలను మంగళవారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో చేర్పించి పుస్తకాలు నోట్‌బుక్‌లు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటకూర్ మండలంలోని వెంకటకిష్టాపూర్ గ్రామానికి చెందిన నీరడి ఆరాధన తల్లిదండ్రులు శ్రీరాములు, కవితతో కలిసి సదాశివపేట మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో కూలీలులుగా పనిచేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ అంజయ్య ఆరాధనతో పాటు కంబాలపల్లి గ్రామానికి చెందిన మద్దికుంట నికిత, ఇందూరి నికితను కేజీబీవీ పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ లలిత, సీఆర్పీ రాజేశ్వర్, సీఆర్టీలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వినూత్న నిరసన



అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

సదాశివపేట(సంగారెడ్డి): సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా మంగళవారం జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, నాయకులు బుచ్చయ్య, శేఖర్, రాంచందర్, గణేష్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి



మొక్కకు నీరు పోస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య

జిన్నారం(పటాన్‌చెరు): హరితహారంలో భాగంగా గ్రామాల్లో వేల సంఖ్యలో మొక్కలు నాటాలని అడిషన్ డీఆర్‌డీఓ జయదేవ్‌ఆర్య అన్నారు. మండల పరిధిలోని వావిలాల గ్రామంలో పర్యటించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జయదేవ్ ఆర్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఎంపీడీఓ రాములు, ఏపీఓ రామ్మోహన్, ఈఓ అనుపమ పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. చంద్రారెడ్డి -9912220353
కె. సంగారెడ్డి -9010294400